# పుస్తకాలే శక్తి - బాలలే భవిష్యత్తు శిల్పులు

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో డా. ఆనందరావు





**మంగళగిరి నవంబర్ 14 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవ వేడుకలు మంగళగిరిలోని రాజీవ్ సెంటర్ గుర్రం జాషువా భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.కే. జూనియర్ కళాశాల లెక్చరర్ డాక్టర్ ఎన్. ఆనందరావు నెహ్రూ, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపేది వారి విజన్‌నేనని పేర్కొన్నారు. డిస్కవరీ ఆఫ్ ఇండియా గ్రంథకర్త జవహర్‌లాల్ నెహ్రూ దేశ అభివృద్ధికి సైంటిఫిక్ టెంపర్ అత్యవసరమని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదే భావాన్ని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కూడా శాస్త్రీయ దృక్పథంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# నవంబర్ 16 న మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ లో యాదవ కార్తీక వన సమారాధన మహోత్సవం



- యాదవ కార్తిక వన సమారాధన కరపత్రాన్ని ఆవిష్కరించిన యాదవ సంఘం ప్రతినిధులు

**మంగళగిరి నవంబర్ 14 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని మంగళగిరి నియోజకవర్గ యాదవ కార్తిక వన సమారాధన మహోత్సవం నవంబర్ 16వ తేదీన ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం ప్రతినిధులు తెలిపారు.యాదవ కార్తీక వన సమారాధన మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం సాయంత్రం తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 16న యాదవ కార్తిక వన సమారాధన మహోత్సవం ఉదయం గోపూజ, సత్యనారాయణ వ్రతం, పిల్లలచే కూచిపూడి, భరతనాట్యం, కళా ప్రదర్శనలు,పిల్లలకు ఆడవారికి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు అలాగే పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల అందజేయనున్నట్లు తెలిపారు. కావున 16వ తేదీన జరిగే యాదవ కార్తిక వన సమారాధన మహోత్సవానికి యాదవ బంధు కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతి నిధులు దానబోయిన సుందరరావు యాదవ్,తాడిబోయిన నాగేశ్వరరావు (టిఎన్ఆర్) తాడిబోయిన భాస్కర్,తుల్లిమిల్లి రామకృష్ణ,తాడిబోయిన బాజీ బాబు,తోట పార్థసారథి, చిన్ని తిరుపతయ్య, దొడ్డక బ్రహ్మానందరావు, సంక్రాంతి అశోక్, వెంపలాకుల శ్రీనివాస్, చెన్నుబోయిన నాగరాజు,బొమ్మన బోయిన రాజేంద్ర ప్రసాద్, తోట సాంబయ్య,సింకా కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ఘన విజయం



**యడ్లపాడు నవంబర్ 14 లక్ష్యం న్యూస్**

బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అఖండ విజయాన్ని సాధించిగా ఈ సందర్భంగా మండల బిజెపిఅధ్యక్షులు తులాబంధుల సత్యనారాయణ ఆధ్వర్యంలో బాంబులు కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర రాజు రావు వారి సుబ్బారావు బీజేవైఎం మండల అధ్యక్షులు మల్లా కోటేశ్వరరావు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బందెల శ్రీనివాసరావు నక్క వెంకట దుర్గ నేలటూరి ఏసురత్నం చెక్క ఆంజనేయులు నక్కా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మారనున్న కాకినాడ దిశ

**కాకినాడ, నవంబర్ 14, (లక్ష్యం న్యూస్)**

కాకినాడ జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఉప్పాడ సమీపంలో రూ.44 వేల కోట్లతో గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ఇది పర్యావరణ హితంగా, పునరుత్పాదక ఇంధనంతో నడుస్తుంది. ఈ ప్రాజెక్టుతో 3 వేల మందికి ఉపాధి లభించనుంది. ప్రభుత్వం భూమి, విద్యుత్, నీటి సరఫరాలో రాయితీలు మంజూరు చేసింది. పరిశ్రమకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు కొనసాగుతున్నాయి.. ఆయా జిల్లాల వారీగా పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తాజాగా కాకినాడ జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థకు చెందిన ఏఎంజీ మెటల్ అండ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేయబోతోంది. ఈ కొత్త పరిశ్రమ ఉప్పాడకు సమీపంలో రాబోతోంది. గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమను సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తారు. దీని కోసం రూ.44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇది గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ. అల్యూమినియంను తయారుచేసే ఈ పరిశ్రమ పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండేలా రూపొందిస్తున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూములను కొనుగోలు చేయడానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం రాయితీలు మంజూరు చేసింది. ఈ విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిశ్రమ రెండు దశల్లో పూర్తికానుంది.. ఈ పరిశ్రమ ద్వారా 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎం గ్రీన్ కంపెనీ, నెదర్లాండ్స్‌కు చెందిన ఏఎంజీ మెటల్ భాగస్వామ్యంతో, రూ.10,050 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ అల్యూమినియం తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయనుంది. ఏఎం గ్రీన్ కంపెనీ ఏడాదికి రెండు మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టుకు ఇటీవల రాయితీలు కూడా మంజూరు అయ్యాయి. గ్రీన్ అమ్మోనియా అంటే పర్యావరణానికి హాని చేయని పద్ధతుల్లో తయారుచేసే అమ్మోనియా. ఇక ఏఎంజీ మెటల్, నెదర్లాండ్స్ కంపెనీ భాగస్వామ్యంతో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు.ఈ పరిశ్రమ పూర్తిగా పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర, పవన విద్యుత్‌తోనే నడుస్తుంది. దీనివల్ల పర్యావరణానికి హాని కలిగే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ పరిశ్రమల ఏర్పాటు కోసం ఏఎం గ్రీన్ కంపెనీ ఇప్పటికే నేమాం వద్ద మూతపడిన స్పెక్ట్రం పవర్ జనరేషన్ కంపెనీకి చెందిన సుమారు 800 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఇప్పుడు అందులోనే ఈ కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టుల విస్తరణకు అదనంగా మరో 250 ఎకరాల భూమి అవసరమని భావించి, దాని కోసం ప్రభుత్వాన్ని కోరింది.గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం 250 ఎకరాల భూమిని మార్కెట్ ధరకు అందిస్తోంది. గ్రీన్ కారిడార్ ద్వారా 2000-2,500 మెగావాట్ల విద్యుత్ కనెక్షన్, రోజుకు 1.75 కోట్ల లీటర్ల నీటిని సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని సంబంధిత శాఖలు సింగిల్ డెస్క్ విధానంలో అనుమతులు మంజూరు చేయాలి. అలాగే ఈ పరిశ్రమకు విద్యుత్ డ్యూటీ, మూలధన పెట్టుబడిపై రాయితీలు ఇవ్వాలి. నీటి సరఫరా ఛార్జీలను తగ్గించాలి. స్టాంపు డ్యూటీ నుంచి మినహాయింపుతో పాటు ఇతర ప్రోత్సాహకాలను కూడా అందించాల్సి ఉంటుంది.

# పాత జిల్లాల్లోనే కలపడం, మండలాల్లో మార్పులపై ఫోకస్

**ఒంగోలు, నవంబర్ 14, (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణపై దృష్టి సారించింది. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి వేరు చేసి, తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడానికి కసరత్తు మొదలైంది. మార్కాపురం జిల్లా ఏర్పాటు, కందుకూరును ప్రకాశంలో కలపడం వంటి అంశాలపై కూడా ప్రభుత్వ యంత్రాంగం చురుగ్గా పనిచేస్తోంది. ప్రజల విజ్ఞప్తులకు అనుగుణంగా ఈ మార్పులు దిశగా అడుగులుపడుతున్నాయి. త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు, ఆయా నియోజకవర్గాలను మళ్లీ పాత జిల్లాల్లోనే కలపడం, మండలాల్లో మార్పులపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే మంత్రులుతో కమిటీని కూడా ఏర్పాటు చేశారు. తాజాగా ఓ కొత్త జిల్లా ఏర్పాటుతో పాటుగా రెండు నియోజకవర్గాలను మళ్లీ పాత జిల్లాలోకే కలిపే దిశగా అడుగులు పడుతున్నాయి. ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చే ప్రక్రియ మొదలైంది. బాపట్ల జిల్లా నుంచి అద్దంకిని వేరు చేసి ప్రకాశంలో కలపడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీసీఎల్ఏ జయలక్ష్మి, కలెక్టర్ వినోద్‌కుమార్‌ను ఆదేశించారు.అమరావతి నుంచి సీసీఎల్ఏ జయలక్ష్మి, కార్యదర్శి వెంకటమురళి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అద్దంకి ప్రాంత సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించి, సమగ్ర నివేదికను రెండు రోజుల్లో పంపాలని బాపట్ల కలెక్టర్‌కు సూచనలు అందాయి. ప్రస్తుతం బాపట్ల జిల్లా సరిహద్దులు, అద్దంకిని వేరు చేసే అంశంపై సాధ్యాసాధ్యాలను వివరిస్తూ నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు రెండు రోజుల్లో సమగ్ర నివేదికను బాపట్ల కలెక్టర్ సమర్పించాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగింది. 2022 ఏప్రిల్ 4న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాలను.. అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజవర్గాలను కలిపి బాపట్ల జిల్లాగా ఏర్పాటు చేశారు. బాపట్ల లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న సంతనూతల పాడు నియోజకవర్గాన్ని మాత్రం ప్రకాశం జిల్లాలోనే కొనసాగించారు. అయితే అద్దంకి నియోజకవర్గంలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర జరిగిన సమయంలో ఆ ప్రాంత ప్రజలు తమ సమస్యను చెప్పుకున్నారు. జిల్లా కేంద్రం బాపట్ల తమకు 70 కి.మీ. దూరంలో ఉందని.. అద్దంకి నుంచి బాపట్ల వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. అద్దంకిని మళ్లీ ప్రకాశం జిల్లాలో కలపాలని కోరారు. తమకు ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు దగ్గరగా ఉంటుందన్నారు. అద్దంకి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా ఈ అంశంపై హామీ ఇచ్చారు.. ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి.మరోవైపు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు సంబంధించి ప్రకాశం కలెక్టర్ రాజాబాబుకు.. అలాగే కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేందుకు అవసరమైన నివేదికను ఇవ్వాలని నెల్లూరు, బాపట్ల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, జేసీలు, ఇతర ముఖ్య రెవెన్యూ అధికారులతో సీసీఎల్ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# ఐగ్రో స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు

## డాక్టర్ చదలవాడ ఆదిత్య ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు





నరసరావుపేట నవంబర్ 14 (లక్ష్యం న్యూస్)

భారతదేశంలోని మొదటి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవం (చిల్డ్రన్స్ డే) నేడు దేశవ్యాప్తంగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నరసరావుపేట కేసనపల్లి రోడ్డుపై ఉన్న ఐగ్రో స్కూల్‌లో జరిగిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక్కడ ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య, పిల్లలతో కలిసి వేడుకలను ఆస్వాదించి, వారికి ప్రేరణాత్మక సందేశాలు అందించారు.బాలల దినోత్సవం భారతదేశంలో పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు వారి సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించే ముఖ్యమైన రోజు. పండిత్ నెహ్రూ, పిల్లలను 'దేశ భవిష్యత్తు'గా పరిగణించి, వారి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఈ రోజున దేశవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు మరియు సంస్థలలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. పిల్లలు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రసంగాలు ఈ వేడుకలలో ముఖ్య భాగం. ఈ సంవత్సరం, యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్ (యునిసెఫ్) థీమ్ 'పిల్లల హక్కులు మరియు సురక్ష'పై దృష్టి పెట్టింది, ఇది ప్రపంచవ్యాప్తంగా పిల్లల సమస్యలను చర్చించేలా చేస్తోంది.ఐగ్రో స్కూల్‌లో జరిగిన వేడుకలలో డాక్టర్ చదలవాడ ఆదిత్య ప్రత్యేకంగా హైలైట్ అయ్యారు. ఆయన తన తండ్రి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సామాజిక సేవలలో ఉన్న అనుభవాన్ని పంచుకున్నారు. డాక్టర్ ఆదిత్య, వైద్య వృత్తిలో ఉండి, యువత మరియు పిల్లల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారు. వేడుకలలో ఆయన పిల్లలతో మాట్లాడుతూ "పిల్లలు దేశానికి మూలస్తంభాలు. వారి విద్య మరియు సృజనాత్మకతను ప్రోత్సహించడం మన బాధ్యత. ఈ రోజు మనం వారి సంతోషాన్ని జరుపుకోవడమే కాకుండా, వారి భవిష్యత్తును సురక్షితం చేయాలి" అని అన్నారు.స్కూల్ ప్రిన్సిపాల్ మరియు టీచర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిల్లలు నృత్యాలు, పాటలు, నాటకాలు మరియు ఆటలలో పాల్గొన్నారు. డాక్టర్ ఆదిత్య విజేతలకు బహుమతులు అందజేసి, అందరినీ అభినందించారు.

# పౌష్టికాహార విలువలపై అవగాహన కలిగి ఉండాలి:

## కౌన్సిలర్ గట్ల అరుణ కుమారి కోటిరెడ్డి




మాచర్ల ఇంచార్జ్: నవంబర్ 14 శుక్రవారం (లక్ష్యం న్యూస్)

బాలింతలు గర్భిణీలు పోషకాహార విలువలపై అవగాహన కలిగి ఉండాలని అర్బన్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ చైర్మన్ ఒకటో వార్డు కౌన్సిలర్ గట్ల అరుణకుమారి కోటిరెడ్డి అన్నారు.శుక్రవారం నెహ్రు నగర్ ఒకటవ సచివాలయం పరిధిలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణ కుమారి కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం సచివాలయ పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిర్వహించాలన్నారు. గర్భిణీలు,బాలింతలు సచివాలయం ద్వారా అందిస్తున్న సౌకర్యాలను, సేవలను పొందాలని కోరారు.అదేవిధంగా అంగన్వాడి సెంటర్ ద్వారా స్త్రీ శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి, అందిస్తున్న పౌష్టికాహారం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ప్రతి సంవత్సరం నవంబర్ 12 వ తేదీ నుండి మరుసటి సంవత్సరం ఫిబ్రవరి 28 వరకు 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు నెమోనియా లక్షణాలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆయుష్మాన్ భారత్ పథకం కింద అభ కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి క్యాన్సర్ క్లీనింగ్, బీపీ,షుగర్,థైరాయిడ్ పరీక్షలను చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కౌన్సిలర్ అరుణ్ కుమారి కోటిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం షాహినా బేగం,ఆశా కార్యకర్తలు నగీన,నిర్మల, అంగన్వాడి కార్యకర్త కమల,శానిటేషన్ సెక్రటరీ నగీన,వీరభద్రపురం ప్రధానోపాధ్యాయులు కే. కేశవరెడ్డి, ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# జాతి సమైక్యతకు ప్రతీక కారంపూడి

## పల్నాటి వీరరాధన ఉత్సవాలు

### - ఉత్సవాలలో వీరచారవంతుల పాత్ర ఎంతో కీలకం

**- మీడియాతో జనసేన మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా.రామాంజనేయులు**



నవంబర్ 14 ,కారంపూడి ,(లక్ష్యం న్యూస్)

వీరగంధము తెచ్చినామయా, వీరులెవరో లేచిరందయ్యా అంటూ పలనాటి గురించి పడుతుంటే విరవేశముతో శరీరము గగుర్పొడిచేది. ఎన్నో వందల సంవత్సరాలు గడిచిపోయినా, తమ పూర్వికులు పల్నాటి యుద్ధంలో పాల్గొని వీరమరణము పొందిన పుణ్యక్షేత్రం కారంపూడి వచ్చి వారికి నివాళులు ఘనంగా అర్పిస్తూ, వారి చరితలను వీర విద్యావంతులు గానంచేస్తుంటే వీరవేశముతో కత్తిసేవ చేసుకుంటూ, శరీరమంతా రక్తసిక్తమవుతున్న లెక్కచేయక అపరవీరభద్రులలా ఉగిపోతున్న వీరాచరవంతులను చూస్తుంటే మాకు ఎంతో ఆశ్చర్యమూ, ఉద్రేకముతో గంభీరమైపోయేవాళ్ళము అని జనసేన మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త ప్రముఖ న్యాయవాది బుసా. రామాంజనేయులు పల్నాటి ఉత్సవాల అనుభవలను మీడియాతో పంచుకున్నారు.